నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రంగారెడ్డి

శుక్రవారం 13 అక్టోబర్ 2023
FRIDAY, OCTOBER 13, 2023
RANGAREDDY
పేజీలు : 12
PAGES

రంగారెడ్డి జిల్లాలో సగం మంది యువ ఓటర్లే

# యువతనే.. నిర్ణేత




**కొత్త ఓటర్ల నమోదుపై** అధికారులు చేపట్టిన విస్తృత ప్రచారం రంగారెడ్డి జిల్లాలో సత్ఫలితాలను ఇచ్చింది. 18 ఏండ్లు నిండిన 66,359 మంది కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకుని త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో మొదటిసారి ఓటేయనున్నారు. జిల్లాలో మొత్తం ఓటర్లు 33,56,056 మంది ఉండగా అందులో 19-39 ఏండ్ల మధ్య ఉన్న ఓటర్లు 16,70,492 మంది ఉన్నారు. సగం మంది యువ ఓటర్లే ఉన్నారు. వారి ఓటు అభ్యర్థుల గెలుపు ఓటములపై తీవ్రప్రభావాన్ని చూపనున్నది. కాగా జిల్లాలో కొత్త ఓటర్లు.. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో 9,174 మంది, ఎల్బీనగర్‌లో 8,566 మంది, మహేశ్వరంలో 9,863 మంది, రాజేంద్రనగర్‌లో 10,488 మంది, శేరిలింగంపల్లిలో 8,663 మంది, చేవెళ్లలో 6,413 మంది, కల్వకుర్తిలో 6,708 మంది, షాద్‌నగర్ నియోజకవర్గంలో 6,484 మంది ఉన్నారు.

-రంగారెడ్డి, అక్టోబర్ 12
(నమస్తే తెలంగాణ)

- మొత్తం ఓటర్లు 33,56,056
- 19-39 ఏండ్ల మధ్య ఉన్న ఓటర్లు 16,70,492 మంది
- తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోనున్న 66,359 మంది
- అసెంబ్లీ ఎన్నికల్లో నిర్ణయాత్మక శక్తిగా నిలవనున్న యూత్

8లో





వికారాబాద్‌లో కారును తనిఖీ చేస్తున్న పోలీసులు

# ముమ్మర తనిఖీలు

## వికారాబాద్ జిల్లాలో విస్తృతంగా నాకాబందీ

ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో వికారాబాద్ జిల్లాలో పోలీసులు తనిఖీలను ముమ్మరం చేశారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు డబ్బు, మద్యం ఇతరత్రా తరలించే వారిపై నిఘాను పెంచారు. కర్ణాటక సరిహద్దు ప్రాంతాలతోపాటు అంతర్ జిల్లా సరిహద్దుల వద్ద కోడ్ ఉల్లంఘన జరుగకుండా 22 చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. అంతర్ జిల్లా సరిహద్దుల వద్ద 8, అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో 7 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి 24 గంటలపాటు బందోబస్తు నిర్వహిస్తున్నారు. కోడ్ ఉల్లంఘిస్తున్న వారిపై ప్రజలు నేరుగా ఫిర్యాదు చేసేందుకు ఎన్నికల సంఘం సీ-విజిల్ యాప్, 1950 టోల్‌ఫ్రీ నంబర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. అంతేకాకుండా వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్ నియోజకవర్గాల్లోని మున్సిపాలిటీలు, మండలాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద విస్తృతంగా వాహనాలను తనిఖీ చేస్తున్నారు. మరో వైపు గ్రామాల్లో అక్రమంగా మద్యం, బెల్టుషాపులు నిర్వహించకుండా ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఎన్నికల కోడ్ ఈ నెల తొమ్మిదో తేదీ నుంచి అమల్లోకి రాగా.. మూడు రోజుల్లోనే అధికారులు రూ. 20.30 లక్షల నగదుతోపాటు 183 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా మద్యాన్ని తరలిస్తున్న 14 మందిపై కేసు నమోదు చేశారు. జిల్లాలో 293 మంది రౌడీషీటర్లుండగా ఇప్పటివరకు 241 మందిని బైండోవర్ చేయగా.. 240 లైసెన్స్‌డ్ గన్లుండగా ఇప్పటికే 170 మంది డిపాజిట్ చేశారు. రూ.50 వేలకు మించి నగదును తరలిస్తే సరైన ఆధారాలు, ధ్రువీకరణ చూపాలని ఈసీ పేర్కొన్నది.

-వికారాబాద్, అక్టోబర్ 12(నమస్తే తెలంగాణ)

- చెక్‌పోస్టుల వద్ద నిఘా పెంచిన పోలీసులు
- జిల్లావ్యాప్తంగా 15 ఏర్పాటు
- కర్ణాటక సరిహద్దులో 7, సరిహద్దు జిల్లాల వద్ద 8 చెక్‌పోస్టుల ఏర్పాటు
- 24 గంటలపాటు నిరంతర గస్తీ
- జిల్లాలోని బెల్టు షాపులపైనా దాడులు
- మూడు రోజుల్లో 20.30 లక్షల నగదు స్వాధీనం
- 183 లీటర్ల మద్యం స్వాధీనం, అక్రమ మద్యం తరలిస్తున్న 14 మందిపై కేసు

సెంటర్‌స్ప్రెడ్‌లో..



# బడులు.. పూల మడులై..

## పలు పాఠశాలల్లో బతుకమ్మ వేడుకలు

- తీరొక్క పూలతో పేర్చి.. పూజలు చేసిన విద్యార్థినులు
- తెలంగాణ సంస్కృతి చాటేలా నిర్వహణ
- అనంతరం సమీపంలోని కొలనుల్లో నిమజ్జనం

లోపలి పేజీల్లో..



వికారాబాద్ పట్టణంలో..

# కులవృత్తులకు చేయూత

2

- లాండ్రీలు, హెయిర్ సెలూన్లకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు
- వికారాబాద్ జిల్లాలో 1601 లాండ్రీ, 1064 హెయిర్ సెలూన్లు
- ఆనందంలో రజకులు, నాయీ బ్రాహ్మణులు